# ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగులు

- రూ.8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి



ఏసీబీ అధికారులకు చిక్కిన జూనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్ (కుడివైపు), ప్రైవేట్ అసిస్టెంట్ రాజు

నిర్మల్ అర్బన్, నవంబర్ 4 : జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శనివారం ఏసీబీ అధికారులు దాడి చేశారు. రూ.8వేలు లంచం తీసుకుంటుండగా, రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలం చాక్‌పెల్లి గ్రామానికి చెందిన సయ్యద్ కరీం తన తండ్రి పేరిట ఉన్న ఆస్తిని గిఫ్ట్ డీడ్ చేసుకునేందుకు సబ్ రిజిస్ట్రార్‌ను కలిశాడు. జూనియర్ అసిస్టెంట్‌ను కలువాలని చెప్పారు. దీంతో కరీం జూనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్‌ను కలిశాడు. పని కావాలంటే రూ.8 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో బాధితులు గత నెల 31న ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు శనివారం కార్యాలయంలో రూ.8 వేలు లంచం ఇస్తుండగా.. జూనియర్ అసిస్టెంట్ ఆ నగదును అరుణ్ కుమార్ తీసుకోకుండా ప్రైవేట్ అసిస్టెంట్ రాజు తీసుకుంటుండగా, పట్టుకున్నారు. కాగా, ఇద్దరిపై కేసును నమోదు చేశామని డీఎస్పీ వెల్లడించారు. ఈ ఘటనలో ఇతరుల ప్రమేయం ఉన్నదా.. అనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

PLOT FOR SALE

★ హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# మహిళలకు ఆరోగ్య 'మస్తు'

- ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు దవాఖానల్లో వైద్య పరీక్షలు
- ఎనిమిది నెలలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న చికిత్స

ఆదిలాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నది. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం కోసం ఆరోగ్యలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నది. గర్భిణుల్లో రక్తహీనత నివారణ, హిమోగ్లోబిన్ శాతాన్ని పెంపొందించేందుకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు.., తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం కేసీఆర్ కిట్లను పంపిణీ చేస్తున్నది. సర్కారు దవాఖానల్లో వైద్యులు గర్భిణులకు క్రమంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తూ మందులు అందిస్తున్నారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది మార్చి 8న ఆరోగ్య మహిళా పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. జిల్లాలో ఐదు ప్రభుత్వ దవాఖానల్లో (బజార్‌హత్నూర్, జైనథ్, శ్యాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆదిలాబాద్ పట్టణంలోని హమాలీవాడీ, పుత్లీబౌళీ, అర్బన్ హెల్త్ సెంటర్) ప్రతీ మంగళవారం మహిళలకు వైద్యులు, సిబ్బంది చికిత్స అందిస్తున్నారు.

**వివిధ వ్యాధులకు చికిత్స..**

జిల్లాలోని ఐదు ఆరోగ్య మహిళా దవాఖానల్లో పలు వ్యాధుల నిర్ధారణ, చికిత్స అందిస్తున్నారు. గర్భాశయం, నోటి, రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్, థైరాయిడ్, మోనోపాజ్ సమస్యలు, మూత్ర సంబంధిత వ్యాధులు, కడుపులో ఇన్‌ఫెక్షన్లు, రుతుస్రావ, అధిక బరువు లాంటి సమస్యలకు చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్య సమస్యలతో దవాఖానాలకు వచ్చే వారి శాంపిళ్లు సేకరించి, టీ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు పంపిస్తారు. అక్కడ సిబ్బంది పరీక్షలు నిర్వహించి, రిపోర్టును తిరిగి దవాఖానకు చేరవేస్తారు. వాటి ఆధారంగా వైద్యులు మహిళలకు అసరరమైన చికిత్స అందిస్తారు. పుత్లీబౌళీ అర్బన్ హెల్త్ సెంటర్, జైనథ్, ఉట్నూర్ మండలం శ్యాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రారంభించింది. దీంతో జిల్లాలో ఈ కేంద్రాల సంఖ్య 5కు చేరింది. ఇప్పటికే ఈ కేంద్రాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. మహిళలు పెద్ద సంఖ్యలో దవాఖానలకు వచ్చి, వివిధ వ్యాధులకు చికిత్స పొందుతున్నారు. జిల్లాలో ఐదు దవాఖానల్లో ఆరోగ్య మహిళా కేంద్రాలు ఉండడంతో సర్కారు వైద్యం మహిళలకు మరింత చేరువ కానున్నది.

**ఆరోగ్య సమస్యలు దూరం..**

ప్రభుత్వం జిల్లాలో ఐదు ప్రభుత్వాసుపత్రుల్లో ఆరోగ్యమహిళా కేంద్రాలను ఏర్పాటు చేసింది. మహిళలకు 8 రకాల వైద్యసేవలు అందిస్తున్నది. రిమ్స్‌లో సేవా కేంద్రం ఏర్పాటు చేసి, ముగ్గురు సిబ్బందిని నియమించింది. వారు వివిధ విభాగాలకు తీసుకుపోయి వైద్య సేవలు అందిస్తారు. హైదరాబాద్ దవాఖానల్లో సైతం మహిళలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి మంగళవారం వీటిల్లో మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన చికిత్స అందచేస్తున్నారు. ఈ కేంద్రాల్లో మహిళా వైద్యులతో పాటు సిబ్బంది ఉంటారు. మహిళలు తమ ఆరోగ్య సమస్యలను పూర్తిగా తెలయజేసే అవకాశం ఉంది. జిల్లాలో ఈ కేంద్రాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి.

**మహిళలకు అన్ని రకాల వైద్యసేవలు..**



ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళలకు అన్ని రకాల వైద్యసేవలు అందుతున్నాయి. ప్రతీ మంగళవారం దవాఖానలో మహిళా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. పరీక్షలు, మందులు ఇస్తున్నారు. ఈ కార్యక్రమం ఫలితంగా మహిళలు తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించి, అవసరమైన వైద్యసేవలు పొందే అవకాశం ఉంది. మంచి వైద్యం అవసరమైన వారికి ఇతర దవాఖానలకు పంపిస్తున్నారు. **- దుగ్గన లక్ష్మి, ఆదిలాబాద్**

# వరి అంతర పంటగా సాగుచేయచ్చు

- రాష్ట్ర ఉద్యానవన శాఖ మాజీ కమిషనర్ వెంకట్‌రాంరెడ్డి
- ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



రైతు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్‌సాగుపై అవగాహన కల్పిస్తున్న వెంకట్‌రాంరెడ్డి

దిలావర్‌పూర్, నవంబర్ 4 : ఆయిల్ పామ్‌లో మూడేండ్ల వరకు అంతర పంటగా వరి సాగు చేయవచ్చునని రాష్ట్ర ఉద్యానవన శాఖ మాజీ కమిషనర్ వెంకట్‌రాంరెడ్డి రైతులకు సూచించారు. దిలావర్‌పూర్‌లోని వ్యవసాయ క్షేత్రంలో శనివారం ఓ ప్రవేట్ కంపనీతో కలిసి ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు సాంప్రదాయ పంటలను సాగు చేయడంతో పంటల దిగుబడి తగ్గుతుందన్నారు. నిత్యావసరాల్లో భాగమైన ఆయిల్‌పామ్‌ను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాలోని పాక్‌పట్లలో 400 ఎకరాల్లో రూ.300 కోట్లతో ఫ్యాక్టరీ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగు ముందుగా ఖమ్మంలో చేసినట్లు, దీనిపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉమ్మడి జిల్లా నుంచి అనేక మంది రైతులను క్షేత్ర పరిశీలనకు తీసుకెళ్లినట్లు వివరించారు. అనంతరం కొందరు రైతులు సాగు చేసేందుకు ముందుకువచ్చారని చెప్పారు. ప్రసుత్తం దిలావర్‌పూర్ మండలంలోని ఒక్క గుండంపల్లిలోనే 400 ఎకరాల్లో ఆయిల్ పామ్‌ను సాగు చేస్తున్నారని తెలిపారు. అడవి జంతువులు, అకాల వర్షాల వల్ల నష్టం ఉండదని వివరించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజికుమార్, రాష్ట్ర ఆయిల్‌పామ్ ప్రత్యేకాధికారి బీఎం రావు, రాష్ట్ర కోరమాండల్ వైస్ ప్రెసిడెంట్ జీవీ సుబ్బారెడ్డి, జోనల్ మేనేజర్, మనోజ్‌కుమార్, సీనియర్ అగ్రానమిస్ట్ పాపిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కోరమండల్ మండల డీలర్లు ముత్యంరెడ్డి, ముత్యం, రైతులు ముత్యంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఓటు బాధ్యతగా గుర్తించాలి

నిర్మల్ టౌన్, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయడం బాధ్యతగా గుర్తించాలని నిర్మల్ జిల్లా నోడల్ అధికారి, డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం స్వీప్ ఆధ్వర్యంలో దీక్ష కళాశాల విద్యార్థులతో ఓటు హక్కు అవగాహన ర్యాలీ తీశారు. పాత కలెక్టర్ కార్యాలయం వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ప్రధాన రహదారిపై విద్యార్థులు నృత్యం చేస్తూ ఓటు విలువను తెలుపుతూ ప్రచారం చేపట్టారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో ముఖ్యమైందని, ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని కోరారు. పాఠశాలలో ఓటరు శాతాన్ని పెంచేందుకు ప్రతిజ్ఞ చేశారు. డీఐఈవో పరశురాం, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, నిర్వాహకులు ప్రమోద్‌రాం, శ్రావణ్, డీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.



నిర్మల్ జిల్లా కేంద్రంలో మానవహారంగా విద్యార్థులు, అధికారులు



పాపను ఎత్తుకున్న డాక్టర్ సీహెచ్ వీఆర్‌ఆర్ వరప్రసాద్

# ఉచిత న్యాయ సహాయ సేవలు అందిస్తున్నాం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్‌ఆర్ వరప్రసాద్

ఎదులాపురం, నవంబర్ 4 : జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయ సేవలు అందిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్ వీఆర్‌ఆర్ వరప్రసాద్ సూచించారు. జిల్లా కోర్టు కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ రూరల్ మండలం రాజుగూడ తండాకు చెందిన ఆదివాసీ గిరిజన మహిళ పారుబాయి ఆడబిడ్డకు జన్మనిచ్చి, మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా, ఆ బిడ్డ బాగోగులను డీఎల్‌ఎస్‌ఏ చూస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆ పాప తన తండ్రి బాపురావ్ సంరక్షణలో ఉన్నదని పేర్కొన్నారు. నిత్యావసర సరుకులు, బట్టలు అందించడం జరిగిందన్నారు. పాప బ్యాంక్‌ఖాతా, ఆధార్ కార్డు ఇప్పించిన తర్వాత సుకన్య సంవృద్ధి యోజన కింద డీఎల్‌ఎస్‌ఏ ద్వారా రూ.10 వేలు జమచేస్తామని తెలిపారు. పాప చదువుతో పాటు సంక్షేమ పథకాలు అందేలా, తండ్రికి ఐటీడీఏ ద్వారా స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి క్షమాదేశ్ పాండే ఉన్నారు.

**చట్టాలపై అవగాహన పెంచుకోవాలి..**

గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, అందుకు డీఎల్‌ఎస్‌ఏ ద్వారా ఉచిత న్యాయ సాయం అందిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్‌ఆర్ వరప్రసాద్ అన్నారు. ఎలాంటి న్యాయ సేవలకైనా డీఎల్‌ఎస్‌ఏను సంప్రదించాలని తెలిపారు.